నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | జూలై 05, 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ సౌజన్య



నవతెలంగాణ - మిడ్జిల్

సీజన్లో వచ్చే వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని , ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్ హెచ్ పీ ఎస్ డాక్టర్ సౌజన్య విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని వస్తుల వసతి గృహం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారని తెలిపారు. పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని దగ్గు ,జలుబు, చలి జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ బాబురావు, హెల్త్ సూపర్వైజర్ సంపత్ కుమార్, ఏఎన్ఎం పారిజాత, ఆశా వర్కర్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ధరణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులు పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి తహసీల్దార్ లతో సమావేశం నిర్వహించి మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులు పై సమీక్షించారు. గత నెల 29 న సీసీఎల్ ఏ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించిన అనంతరం గత నెల 29 నుంచి ఇప్పటివరకుఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని తహసీల్దార్ లతో సమీక్షించారు. సి.సి.ఎల్. ఏ ప్రతి రోజు మానిటర్ చేస్తున్నందున దరఖాస్తులు పరిశీలన చేసి ఆప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అదే ఇసుక పెనాల్టీ లపై సమీక్షించారు. మీ సేవ పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,అర్.డీ. ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి దందా.. యధాతథం

- ముట్ట జెబితేనే రిజిస్ట్రేషన్
- అది భూమి అయినా... వాహన మయినా
- వరస మారదు... సమస్య తీరదు
- పట్టించుకోని పై అధికారులు
- ఆందోళనలో బాధితులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థల్లో అవినీతి దందాకు అంతులేకుండా పోతోంది. వాహనం అయినా... అది పట్టా భూమి, ఇల్లు తధితర స్థిరాస్తి కొనుగోళ్లు ఏవ యినా.. పైసా లేనిదే పనులు జరగడం లేదు. ఫైల్ ఆగిం దంటే చాలు డబ్బుల కోసమని తెలిసిపోతుంది. గుట్టు చప్పు డు కాకుండా నడిచే ఈ దందా పై అధికారులకు సైతం తెలు సనే విమర్శలు వస్తున్నాయి. హేవీ లైసెన్స్ కావడానికి ఒకోక్కరి దగ్గర రూ.10 వేలు వసూలు చేస్తున్నారంటే ఆర్టీఓ కార్యాలయంలో ఈ దందా ఏస్థాయిల నడుస్తోందో ఇట్టే అర్థమవుతోంది. కింది స్థాయిలో జరుగుతున్న అవినీతిని అరి కట్టడానికి కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు చర్యలు తీసుకో వాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరు తున్నాయి. ఆరుగాలం కష్టపడి సొంతింటి నిర్మాణం కోసం వంద గజాల స్థలం కొంటే కొన్నదాని కంటే రిజిస్ట్రీ ఖర్చులు రెట్టింపు అవుతున్నాయి. ప్రభుత్వ జాగాలు ఉన్న వారికి డాక్యుమెంటేషన్ కోసం వేల రూపాయలు తీసుకుం టున్నారు. ప్లాటుకు అయితే రూ. 1000, ఇల్లు రిజి స్ట్రేషన్‌కు రూ.2000, ఇల్లు పెద్దది అయితే రూ.5000లు ఇక జీపీఏ అయితే రూ.25 వేలు వసూలు చేస్తున్నారు. దస్తావేజు తయారి దగ్గరే మొత్తం చేరాల్సిన ముడుపులు చేరుతాయి. డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే... ప్లాటు రిజిస్ట్రేషన్‌కు సవాలక్ష కొర్రీలు పెడతారు. చివరికి ఇది ప్రభుత్వ , పోరం పోగు, దేవాదయ, టెనెంట్ ఉందన్న కారణం చూపుతారు. ఇన్ని ఆటంకాలతో ఏగలేక బాదితులు అడిగిన కాడికి ఇచ్చుకొని రిజిస్ట్రేషన్ చేయించు కుం టున్నారు. ఇక సాగు భూముల విషయంలోనూ... ఆటం కాలు ఏర్పడుతున్నాయి. ఎవరైనా ప్రయివేటు వ్యక్తులు భూ మిని రిజిస్ట్రేషన్ చేయరాదని దరఖాస్తు చేసుకుంటే... నిలిపేస్తున్నారు. ఏ చిన్న సాకును చూపినా.. రిజిస్ట్రీ ఆగు తోంది. పేర్లలో తప్పులు ఉన్నా... సర్వేనెంబరులో తగిన భూమిలేకపోయినా... తహసీల్దార్ దగ్గర ఫైల్ పెండింగ్‌లో ఉంటుంది. ముడుపులు ఇస్తే... మాత్రం ఫైల్ చక చక



ముందుకు కదులుతోంది. ఆర్టీఓ తీరు మరోలా ఉంది. వాహనాల రిజిస్ట్రీ కోసం వెలితే అధికారులు వాహన దారులకు చుక్కలు చూపుతున్నారు. ముఖ్యంగా పక్క రాష్ట్రం వారు పక్క జిల్లా వారు నెంబరు ప్లేట్ మార్చు కోవ డానికి వస్తే... రూ. 10 వేలకు పైగా ముక్కు పిండి గుంజు తున్నారు. పెద్ద వాహనం అయితే ఇంకా ఎక్కువగానే ఉం టుంది. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో వసూళ్లు మాత్రం ఆఫ్‌లైన్‌లో చేస్తున్నారు. చేయి తడపనిదే డ్రైవింగ్ లైసెన్స్ రాదు...కొత్త వాహనానికి నెంబరు ప్లేట్ రాదు హైవీ లైసెన్స్ చేతికి రాదు. ఇన్ని సమస్యల మద్య కార్యాలయానికి వెల్లాలంటేనే వినియోగ దారులు జంకుతున్నారు. ఈ అవినీతి దందా పై అధికారులకు తెలిసినా.. చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.

కార్యాలయాకి వెల్లలేక పోతున్నాం...

నేను భూమి రిజిస్ట్రేషన్ కోసం వెలితే... నీపేర భూమి లేదంటున్నారు. ధరణి రాకముందు మాది ప్రయివేటు పట్టా భూమి. ఇప్పుడేమో ధరణివచ్చిన తర్వాత ప్రభుత్వ భూమిగా మారింది. అధికారులు డబ్బులు ఇస్తే... అన్ని పనులు చేస్తున్నారు. డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాం.

- లక్ష్మన్, తాదూరు, నాగర్‌కర్నూల్ జిల్లా

విద్యా సంస్థల బంద్ విజయవంతం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు ఉన్నాయని పరీక్ష మళ్లీ నిర్వహించాలని గురువారం దేశ వ్యాప్త విద్యా సంస్థలు బంద్ పిలుపుమేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బంద్ విజయవం తమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సీతారాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 14న నీట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పి. అంతకన్నా ముందే జూన్ 4వ తేదీన విడుదల చేశారని అన్నారు. ఒక దిక్కు దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్ని కల ఫలి తాలు ఉండటంతో, అందులోనే నీట్ ఫలితాలు విడుదల చేయడం సరైంది కాదని అన్నారు. పార్లమెంట్‌లో నీట్ ను రద్దు చేస్తున్నామని తీర్మానం చేయా లని అన్నారు. చాలామంది పేద విద్యార్థులు కష్టపడి లక్షల రూపా యల ఖర్చుపెట్టి చదువుతున్న ర్యాంక్ లు రాలేకపోతున్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా 67 మందికి 720 మా ర్కులకు గాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి ర్యాంకు రావడం, అలాగే అందులో 10మంది విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుంచి ఉండటం పరీక్ష పత్రాలు లీకైనట్లుగా అనుమానాలు ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఇద్దరికీ అంతకుముందు నలుగురికి మా త్రమే 720 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు రాగ ఈ సారి దేశవ్యాప్తంగా 68 పైగా ఎలా వచ్చాయని ప్రశ్నించారు. న్యాయబద్ధమైన సుప్రీంకోర్టు రి టైర్డ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఎవరైతే విచారణలో దోషులుగా తేలుతారో వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వెంటనే నీట్ 2024 పరీక్షను మళ్లీ నిర్వహించాలన్నారు. సక్రమంగా ఏ పరీక్షను కూడా నిర్వహించలేనటువంటి వ్యవస్థను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ,ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీట్ రీఎగ్జామ్ నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - మహమ్మదాబాద్

నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరాశిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు బంద్ విజయ వంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. నీట్ పరీక్ష దేశ చరిత్రలోనే కనివిని ఎరగని రీతిలో అవకతవకాలు జరిగాయని ఆరోపించారు. నీటి పరీక్ష నిర్వహించే ఎన్ టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్నప్పటికీ స్పందన లేకపోవడం దారుణం అని అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి, ఎన్ టీఏను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీట్ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధమైన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎవరైతే విచారణలో దోషులుగా తేలుతారు వారిని కఠినంగా శిక్షించాలి, మళ్లీ వెంటనే నీట్ పరీక్షను నిర్వహి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కేశవులు, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మిడ్జిల్

కోట్ల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమా డుతుందని నీటి పరీక్షలో లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ డిమాండ్ చేశారు. ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ విద్యార్థి సంఘాల పిలుపు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలాలు, ప్రైవేట్ పాఠశాలను ఎన్ ఎస్ యు ఆధ్వర్యంలో బంధు నిర్వహించినట్లు తెలిపారు. బంద్‌కు సహకరించిన ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులకు విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్య క్షులు శ్రీశైలం యాదవ్, ఎండీ సల్మాన్, నరేష్, ప్రశాంత్, మహేష్, గణేష్, సా యి, మహేష్, మల్లేష్, శ్రీకాంత్, వేణు, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం ఆఫీస్‌లోని జూనియర్ అసిస్టెంట్, ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి 3 నెలల నుంచి 12నెలల బకాయిలు ఉయ్యాయని, బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 441 గ్రామపంచాయతీలో దాదాపు 1800 మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని. నెలల తరబడి జీతాలు రాకపోవడంతో అర్థాకలితో పనులు చేస్తున్నారన్నారు. పెరిగిన ధరలు ఒకవైపు రెండో వైపున స్కూలు తెరవడం వల్ల పిల్లల ఫీజులు, బట్టలు, పుస్త కాలు తదితర ఖర్చులు పెరిగి గ్రామపంచాయతీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. మేజర్ గ్రామపంచాయతీలో నిధులు ఉన్న ప్ర భుత్వ నిబంధన వల్ల జీతాలు శాంక్షన్ చేయడం పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందిగా మారిందని, జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ,ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ,ఉపాధ్యక్షుడు నారాయణ, శివరాములు, వెంకటయ్య తదితరులు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈ నెలలో జీతాలు విడుదల చేయనిచో సమ్మె చేస్తామని హెచ్చరించారు .

తెలంగాణ రైతాంగ తొలి ..

సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

- కలెక్టర్ విజయేందిర బోయి





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రైతు సంఘ తొలి సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య అని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయపు సమా వేశపు హాల్‌లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరివిముక్తి కోసంపోరాడిన మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్యనేనని పేర్కొన్నారు. భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో సాధారణ గొర్రెల కాపరుల కుటుం బంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆద్యుడయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసి ఉద్య మానికి ఊపిరి పోశారని, ఆయన ఆశయాలను నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్ర మం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,బీసీ సంక్షేమ అధికారిణి ఇందిర,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు,కలెక్టరేట్ ఏ. ఓ.శంకర్,కురువ సంఘం అధ్యక్షులు నర్సింహులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ...

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి ని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు మా ట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అంటేనే భూస్వామ్య వ్యతిరేక పోరాటం. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రజాకార్ల ముష్కరుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఏర్పడ్డ స్వతంత్ర రాజ్యాల్లో నిజాం రాజ్యం ఒకటి అని అన్నారు. ఇందులో భాగంగానే హైదరాబాదు సహా తెలంగాణ ప్రాంతం ఉండేదని, నిజాం రాజు ప్రజల్ని తీవ్రంగా హింసించేవాడు భూమిపై అధిక సిస్తులు వసూలు చేసేవాడని, కట్టని వారిని శిక్షించేవాడని, ఇతనికి అండగా గ్రామాల్లో భూస్వాములు ఉండే వారు క్రమంగా నిజాం అండ చూసుకొని భూస్వా ములు గ్రామాల్లో చెలరేగిపోయారని పేర్కొన్నారు. ఎంతోమంది పేదల భూములు లాక్కుని వారి చేతుల్లోనే వారిని కూలీలుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దుర్మార్గమైన పద్ధతిని మార్చడానికి కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సంఘాలు పెట్టి సమా వేశాలు నిర్వహించారని అన్నారు. ఇన్ని ఇబ్బందులు పెడుతున్నా రజాకారులకు వ్యతిరేకంగా కమ్యూ నిస్టుల ఆధ్వర్యంలో గుతుపర చేతబట్టి పోరాటం చేశారన్నారు. ఆ తర్వాత మహిళలు యువకులు దళాలుగా ఏర్పడి గ్రామాలకు రక్షణ కవచాలుగా నిలిచారన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి కిల్లి గోపాల్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య కడవెండి గ్రామంలో సాధారణ కుటుం బంలో జన్మించాడని అన్నారు. అప్పటికే నిజాం నిరంకుషత్వం పై ప్రజలు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరుబాట పట్టారన్నారు. 60 గ్రామాలకు దేశము ఖులుగా ఉన్న విసనోరు రామచంద్రారెడ్డి దీన్ని జీర్ణించుకోలేకపోయాడు తనఅంతు చూసేందుకు సంఘాలను పెట్టారనే కోపంతో రగిలిపోయారని, ఎలాగైనా వాటిది అనచాలని ఉద్దేశంతో కడివెండి గ్రామంలో ఆంధ్ర మహాసభ ఏర్పాటైంది. 1946 జూలై 4న తెలంగాణ సాయుధ రహితంగా పోరాట చరిత్రలో ఒక మైలురాయి అన్నారు.

మానవాళికి మొక్కలే జీవనాధారం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మానవాళికి మొక్కలే జీవనాధారం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర ంలోని ప్రభుత్వ యంవిఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో, మహబూబ్ నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతుగా కనీసం పది మొక్కలు నాటించాలన్నారు. అలాగే డిగ్రీ చదువుతున్న 3000 మంది విద్యార్థులు వన మహో త్సవం కార్యక్రమంపై విరివిరిగా ప్రచారం నిర్వహించాలని, అలాగే వారి తల్లి పేరుతో ఒక చెట్టు పెంచి వాటి సంరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. ఈ ఎంవీఎస్ డిగ్రీ కళా శాల ను ప్రతిష్టాత్మకంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని, ప్రధాన మంత్రి ఉషా స్కీం కింద రూ.10 కోట్ల నిధులు ఉన్నా యని , ఇక్కడ గర్ల్స్ హాస్టల్ కోసం శంకుస్థాపన త్వరలో చేస్తున్నట్లు తెలి పారు. ఇంటిగ్రేటెడ్ భవనంగా మూడు అంత స్తులలో నిర్మించేందుకు రూ.25 కోట్ల రూ పాయలు అవసరం ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారని, ప్రస్తుతం రూ.5 కోట్ల నిధులు భవన నిర్మాణానికి సంబంధించి ఉన్నట్లు తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లాను ఎడ్యుకేషనల్ హబ్ గా తయారు చేయడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అ న్నారు. అందులో భాగంగా కొడంగల్, దేవరకద్ర , మహబూబ్ నగర్‌లలో వివిధ విద్యాసంస్థలకు శ్రీకా రం చుట్టారని , జిల్లాకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఒకటి తెచ్చేందుకు కృషి చేస్తున్నాం అని, చదువుకోవాలనే ఉమ్మడి జిల్లా విద్యార్థులకు మహబూబ్ నగర్ జిల్లా స్వర్గధామం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ , మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ రాణి, అంజద్ , లక్ష్మణ్ నాయక్, తిరుమల వెంకటేష్, అర్షద్ , ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మా వతి, లక్ష్మణ్ యాదవ్, కిషన్ నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రైవేటీకరుణ కోసమే బొగ్గు గనుల వేలం : సీపీఐ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నల్ల బంగారగనీ సింగరేణి ప్రైవేటీకరుణ చేసే కుట్రలో భాగంగానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలానికి పూనుకున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాల నరసింహ ఆరోపించారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మహబూబ్ నగర్ జిల్లా సమితి సమావేశం పీ.సురేష్ అధ్యక్షతన జరిగింది. అనంతరం తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బాల నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని సహజ సంపదను ఆదాని అంబానీ లాంటి కొద్దిమంది ఆర్థిక కుబేరులకు దోచి పెట్టేందుకు లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ విధ్వంసానికి పూనుకుంటుదని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చిందని , దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను వేలం వేసి రూ.28 లక్షల 668 వేల కోట్లను జమ చేసుకో వడానికి వేలం వేస్తున్నారని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగాల కల్పనకు మారుపేరైందని అన్నారు. వేలంను రద్దుచేసి సింగరేణికే బొగ్గు బ్లాకులను కేటాయించాలని అన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంత అన్యాయం జరుగుతున్న స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బీ.బాలకిషన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.సురేష్,డీ.రాము, ఆర్.అల్వాల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు ఎన్. శంకర్ నాయక్, ఎస్.చాంద్ పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సీ.రాజు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో షెడ్యూల్‌కులాలు, షెడ్యూల్డ్ తెగల రక్షణ కోసం పనిచేసే అనధి కార విజిలెన్స్ మానిటరీ కమిటీ కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు ఆర్డీవో నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 11వ తేదీ లోపు ఆర్డీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

క్రీడలు క్రమశిక్షణ నేర్పిస్తాయి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

చిన్నారుల్లో క్రీడలు క్రమ శిక్షణ నేర్పిస్తాయని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురు వారం జిల్లా క్రీడా మైదా నంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన 10వ , అండర్ 19 తెలంగాణ బాట్మెంటన్ చాంపి యన్ షిప్ 2024 పోటీలు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాట్మెంటన్ చాంపియన్ 2024 పోటీ లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహబూబ్ నగర్ పట్టణం రాష్ట్ర స్థాయి పోటీలకు వేదిక కావడం ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా క్రీడలకు కేరాఫ్ గా నిలిచి, మహబూబ్ నగర్ జిల్లా నుంచి గొప్ప క్రీడాకారులను వెలికితీసి జాతికి పరిచయం చేయాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఏ క్రీడలో అయినా రాణించాలంటే క్రీడల మీద ఆసక్తి మాత్రమే కాదు, క్రమశిక్షణ కూడా ఎంతో ప్రధానం అని ఆయన చె ప్పారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్య కాదని, పాల్గొన్న ప్రతి క్రీడా కా రుడు విజేతనే అని ఆయన తెలిపారు. మనకు మంచి ఇండోర్ స్టేడియం అందుబాటులో ఉందని, భవిష్యత్తులో అంంతర్ రాష్ట్ర టోర్నమెంట్, జాతీయ స్థాయిలో కూడా నిర్వహించే టోర్నమెంట్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుంది అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, డి. శ్యామ్ సుందర్ గౌడ్, రవి కుమార్ సాదుత్ ఖాన్ పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా బాబురావు

బాలానగర్ :

బాలానగర్ మండల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన బాబురావుని మండల ప్రత్యేక అధి కారిగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయ డంతో గురువారం ఉదయం 10:30 గంటలకు బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడున్న ఎంపీ డీవో శరత్ బాబు లీవ్‌లో ఉండ టంతో బాధ్యతలు స్వీకరి ంచారు. ఆయన వెంట ఏపీవో రాజేశ్వరి, పర్యవేక్షాధికారి రాజశేఖర్, సిబ్బ ంది ఉన్నారు. బుధవారం నుంచి మండల ప్రాదేశిక సభ్యులు జెడ్పీటీసీ సభ్యుల పదవి కాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతుంది.

వస్తువుల రికవరీ.. నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో 2018 సంవత్సరంలో కటికే రవీందర్ ఇంట్లో దొంగతనం జర గగా ఫిర్యాదారుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాలా నగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామపంచాయతీ పరిధిలో గల మా మిడి గుట్ట తండాకు చెందిన యువకుడు శరత్ దోపిడీకి పాల్పడ్డాడు గురు వారం ఉదయం జాతీయ రహదారిపై చెక్ పోస్ట్ చేస్తూ వాహనాలను తనిఖీ చేస్తుం డగా నిందితుడు భయాందోళనతో పారిపోతుండగా పోలీసులు పట్టు కొని విచారించగా 30 తులాల వెండి. తులం బంగారం రికవరీ అయినట్లు ఎస్ఐ తిరుపాలజీ తెలిపారు. నిందితుడిని జడ్జర్ల ముంజుకోర్టు ఎదుట హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

ధరణి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి: ధరణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని, రోజుకు కనీసం 15 దరఖాస్తులు పరిశీలించి దస్త్రాలు తనకు పంపించాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లు, ఆర్డీవోతో ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని, ఇలాంటివి తన దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారులు వరుసగా ఏసీబీ దాడుల్లో పట్టుబడటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లాలో అధికారులు లంచం తీసుకోవడం లేదా ప్రజలను ఇబ్బంది పెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడొద్దని సూచించారు. లంచం తీసుకుంటే ఉద్యోగి జైలు కు వెళ్ళడమే కాకుండా వారి కుటుంబం వీధిన పడుతుందన్నారు. పెండింగ్ మ్యూటేషన్, సక్షేశన్, పాస్‌బుక్ లో కరెక్షన్, కోర్టు కేసు సమాచారం వంటి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నపిల్లల రక్షణకు పటిష్ట చర్యలు

- జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహిళలు, చిన్నపిల్లల రక్షణకు పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం కార్యాలయాన్ని గురువారం ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆకతాయిల వల్ల మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నెంబర్లకు ఫోన్ ద్వారా కానీ వాట్సాప్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీసీఆర్‌బీ డీఎస్పీ పీ. కృష్ణకిషోర్, సైబర్ క్రైమ్ డీఎస్పీ రత్నం, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ముని, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్, ఏహెచ్‌టీయూ ఎస్సై అంజాద్, భరోసా సెంటర్, షీ ,టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్యానాయక్



ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-పానగల్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పరిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని, వారి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్యనాయక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఫోన్ ద్వారా మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇచ్చామని వారం రోజుల్లో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తాన్నారు. అనంతరం బాల్యనాయక్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 8 ఏళ్ల నుంచి పంచాయితీ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో వారి పరిస్థితి దీనంగా మారిందన్నారు. ప్రతి నెల అప్పు చేసి కుటుంబాన్ని పోషించే పరిస్థితి ఉందన్నారు. 20 రోజుల్లో జీతాలు చెల్లించకుంటే కార్మికులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కిషన్ నాయక్, అంజన్‌రెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్ బాలస్వామి, మద్దిలేటి, సురేష్, బాల స్వామి, నాగన్న, అర్జున్, శాంతమ్మ నాగమ్మ, కృష్ణ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీకి ఘన సన్మానం



జెడ్పీటీసీ పద్మా వెంకటేష్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

జిల్లా పరిషత్ పాలక మండలి సభ్యుల పదవీ కాలం ముగియడంతో గురువారం పెబ్బేరు జెడ్పీటీసీపెద్దింటి పద్మ వెంకటేష్‌ను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీస్సులతో ఐదు సంవత్సరాల పాటు జెడ్పీటీసీగా మండల ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్గిందన్నారు. మాకు ఓట్లు వేసి జడ్పిటీసిగా గెలిపించి ఈ ఆవకాశం ఇచ్చిన పెబ్బేరు మండల ప్రజలను చిరకాలం గుర్తు పెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు గోవిందునాయుడు, మెగులన్నయాదగిరి, వెంకటేష్, ఎస్.చిన్న రాయుడు, ఎస్ కృష్ణ, పి.సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

కారు అద్దాలు పగలగొట్టి రూ.లక్ష చోరీ

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలు పగలగొట్టి రూ.లక్ష చోరీ చేశారని పట్టణ ఎస్సై జయన్న తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మూసాపేట్ మండలం మహమ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మల్లెల వినయ్ కుమార్ రెడ్డి వనపర్తిలోని బంధువులకు రూ.లక్ష 30వేలు ఇచ్చేందుకు కారులో వనపర్తికి వచ్చారు. పట్టణంలోని పూజ ఎలక్ట్రానిక్స్ ఎదుట కారు పార్క్ చేసి ఐసీఐసీఐ ఏటీఎం నుంచి రూ. లక్ష డ్రా చేసుకొని నగదును కారులో ఉంచి తిరిగి రూ.30వేల కోసం ఏటీఎంలోకి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలు పగలగొట్టి లక్ష రూపాయలను తీసుకెళ్లారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆవిర్భావ వేడుకల సన్నాహక సమావేశం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భా వ వేడుకలను వ్యవస్థాపక అ ధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దండు శ్రీనివాసులు అన్నారు. గురువారం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఆత్మకూరులో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు ఆజ్జపాగ లక్ష్మణ్ మా దిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా కట్టలు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడి ఆధ్వర్యంలో జెండా ఎగు ర వేసి వేడుకలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో గ్రామ ఉప అధ్యక్షు డు భాస్కర్, వీరరాఘవపురం గ్రామ అధ్యక్షుడు కృష్ణయ్య, దేవరపల్లి గ్రామ అధ్యక్షుడు బాలకొండ, తూంపల్లి గ్రామ అధ్యక్షుడు మురళి, కత్తెపల్లి గ్రామ అధ్యక్షులు విష్ణు, తిప్పడంపల్లి గ్రామం ఎమ్మార్పీఎస్ నాయకులు శేఖర్, గట్ట న్న, కురుమన్న, తిరుపతి, వెంకటేష్, చంద్రయ్య, రమేష్, అంజనేయులు, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

ముళ్ల పొదల తొలగింపు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ శివారులో దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయ భూమిలో ఉన్న ముళ్ల పొదలను గురువారం అధికారులు జేసీబీతో తొలగించారు. ఈభూమిని త్వరలో సర్వే చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్ ,పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ,జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, పుల్లరి గణేష్, చికెన్ వెంకటన్న, మ్యాదరి నాగరాజ్, షంషీర్, నాగేష్, వడ్డే చిన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న మోదీ

- నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలి
- నెట్ అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి
- ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్
- వనపర్తి జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-వనపర్తి

దేశ విద్యారంగాన్ని మోదీ ప్రభుత్వం అబాసుపాలు చేస్తోందని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా వనపర్తి జిల్లాలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు చరణ్ మాట్లాడుతూ పేపర్ లీకులు, స్కామ్‌లు, పరీక్షల రద్దుతో మోదీ ప్రభుత్వం అంతర్జాతీ యంగా భారత దేశం పరువు తీసిందన్నారు. నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఏర్పాటు చేసిన సిట్ తెల్పిందన్నారు. లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేపట్టకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. కేవలం గ్రేస్ స్కోర్ కార్డు రద్దు చేసి వారికి పరీక్ష నిర్వహించి దీని నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. నీట్‌తో పాటు నెట్, నెట్ సిఐఎస్సిఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా నీట్ లీకేజీ వల్ల విద్యార్థులు ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడిందన్నారు. అత్యున్నతమైన వైద్య విద్య అమ్మకానికి పెట్టా రని విమర్శించారు. రాష్ట్రంలో కూడా ప్రైవేట్, కార్పొరేట విద్యాసంస్థల్లో ఫీజుల దందాను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు భరత్, సాయి, మహేష్, వెంకటేష్, రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ, పీడీఎస్‌యూ నాయకులు రమేష్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు చరణ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి

మదనాపురం: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ చేపట్టిన విద్యాసంస్థల బంద్ మదనాపురం, కొత్తకోట మండలాల్లో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసివేసిన పాఠశాలలను తెరచి విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్‌కు సహకరించిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజవర్ధన్, కమిటీ సభ్యులు వరుణ్, సిద్ధు, లక్ష్మణ్, నరహరి ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

పెబ్బేరు: మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలను మూసి వేశారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్‌యూ పట్టణ అధ్యక్షుడు జే.నరేష్ కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు పి.అనిల్ నాయుడు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్వాల సాయి తేజ గౌడ్, అర వింద్ గౌడ్, అరవింద్‌యాదవ్, బుచ్చి బాబు, శ్రీరాం, శ్రీకాం త్, కవేందర్, పవన్, నితిన్, బాలు, లోకేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ఆత్మకూర్, అమరచింత మండలాల్లో విజయవంతమైంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలను మూసి వేయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే.రాఘవ, నాయకులు అజయ్ మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజ్‌లపై సమగ్ర విచారణ జరపాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లుగా 65 పేపర్లు లీక్ అయ్యాయని, కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని విమర్శించారు. ఇవన్నీ తెలిసి కూడా కేంద్ర విద్యాశాఖ మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ యూనివర్సిటీలో విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి యూనివర్సిటీలో ప్రజాస్వామ్య యుత వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్ ,రమేష్, మండల నాయకులు రాఘవేంద్ర, సాయి, సంతోష్, రాకేష్ వాజిత్ చరణ్ పాల్గొన్నారు.

వీపనగండ్లలో...

వీపనగండ్ల: మండలంలో వాపక్ష సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామ కృష్ణ తెలిపారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసి వేసినట్లు తెలిపారు. పేపర్లు లీకే జీలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, నీలో తప్పల్, దా మోదర్, శ్రీకాంత్, అశోక్ మహేందర్, శేఖర్, లోకేష్ నిరంజన్ కిరణ్ అజయ్ ,సైదులు ఉమేష్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు



ఆత్మకూర్‌లో ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు



మదనాపురంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి



వీపనగండ్లలో పాఠశాలను బంద్ చేయిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పోరాట వేగుచుక్క దొడ్డి కొమరయ్య

- ఆయన ఆశయాలను కొనసాగిస్తాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-వనపర్తి

సాయుధ పోరాట వేగుచుక్క దొడ్డి కొమరయ్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కుమరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ ముఖ్ గుండాల తుపాకి తూటాలకు దొడ్డి కొమరయ్య మొట్టమొదట అమరుడయ్యాడన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అంటేనే భూస్వామ్య వ్యతిరేక పోరాటం, నిజాం నిరంకుశ పాలనను ఎదిరించడం, నైజాం సైన్యపు ఊచకోతను ధిక్కరించడం, మూడువేల గ్రామాల్లో ఎర్రజెండాలను ఎగరేసి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నాలుగు వేల మంది తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులయ్యారని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకపోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇవ్వాలని, ఐదు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి ఎండీ.జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజు, ఎం.కృష్ణయ్య, బాల్యనాయక్, వెంకటేష్, రమేష్, ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

కొమరయ్య జీవితం స్ఫూర్తిదాయకం

- జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి

వనపర్తి రూరల్: తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. బీసీసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ ప్రాంగణంలో కొమరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబుల ఆగడాలకు విరుద్ధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తొలి అమరుడు అయ్యాడని గుర్తు చేశారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వీరులను ఎప్పటికీ మరచిపోవద్దనీ, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం, దేశం అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. బి సి సంక్షేమ శాఖ అధి కారి సుబ్బారెడ్డి, జిల్లా అధికా రులు, కుల సంఘాల నాయకులు నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ- వనపర్తి

ఐటీఐ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు రెండో విడత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, వనపర్తి జిల్లా కన్వీనర్ బక్కన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో అర్హత కలిగిన అభ్యర్థులందరూ iti.telangana.gov.in లో దరఖాస్తు చేసుకోవడానికి జూలై 4 తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.మరిన్ని వివరాలకు 9849643932 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు డీలర్ అంజనేయులు గౌడ్ మాతృమూర్తి సరోజమ్మ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటిసి మహానంది కృష్ణయ్య యాదవ్ గురువారం మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పిఏసిఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ యాదమ్మ గోపాల్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, నాయకులు మనోజ్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, మహేష్, బాలరాజు, శ్రీనివాసులు, నరసింహ, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళలు ఆదాయంపై దృష్టి పెట్టాలి

నవతెలంగా- ఆత్మకూర్

మహిళలు కుటుంబ ఆదాయం పెంపుపై దృష్టి పెట్టాలని అడిషనల్ డిఆర్‌డిఓ భీమయ్య సూచించారు. గురువారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని మండల మహిళా సమాఖ్యలో జరిగిన అమరచింత, ఆత్మకూరు మండలాల ఏపీఎం, సిసి, మరియు విఓఏ ల ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన "ఇందిరా మహిళా శక్తి" కార్యక్రమాలను నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళా శక్తి క్యాంటీన్, పేరటి కోళ్ల పెంపకం, మొబైల్ చేపల యూనిట్, పాడి పశువుల పోషణ, న్యూ ఎంటర్ ప్రైజస్ లో అర్హులైన మహిళలను అందరి సమక్షంలో ఎంపిక చేసి తీర్మానం చేసి సిసి ల ద్వార సబ్మిట్ చేయాలని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఏప్రిల్ నెలలో నిర్వహించినటువంటి డ్రంకెన్ డ్రైవ్‌లో రామచంద్రయ్య, రామాంజనేయులుకు గురువారం మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్షన విధించినట్లు రూరల్ ఎస్సై పల్ల జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రాణాలు పోవడంతో పాటు కుటుంబం జీవనాధారం కోల్పోవడంతో పాటు కుటుంబం మొత్తం రోడ్డున పడుతున్నాయన్నారు. ఒక చిన్న పొరపాటు వల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయన్నారు. ఇకమీద డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ఎక్కువగా చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు.

మీరు అధికారంలో ఉన్నప్పుడు గుర్తు లేదా?

నవతెలంగాణ -వనపర్తి

బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా, మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ సహాయనిధి చెక్కులను ప్రజాప్రతినిధులు కాకుండా కలెక్టర్ ద్వారా ఇవ్వాలని గుర్తుకు లేదా అని మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకులు మండ్లదేవన్న నాయుడు గురువారం ఒక ప్రకటనలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కలెక్టర్ ద్వారా పంపిణీ చేయాలని కోరుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖ రాయడం దొంగ దొంగ దొంగ అని అర్చినట్లు ఉందని ఆయన మండపడ్డారు. పోస్ట్ ఆఫీస్ ల ద్వారా, పోస్ట్ ద్వారా అందజేయాలని చెప్తున్నా మీరు అధికారంలో ఉన్నప్పుడు ఆ విధంగా చేశారా అని నిలదీశారు.

అసెంబ్లీ ఎన్నికల కన్న నాలుగు నెలల ముందు నుంచి ప్రజల నుండి తీసుకున్నా ముఖ్యమంత్రి సహాయ నిధి అప్లికేషన్ ఫా రాలను నాగవరం పార్టీ కార్యాలయంలో ఉంచుకున్నది మీరు కాదా అని నీలాదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం సహాయనిది అప్లికేషన్లు కాంగ్రెస్ ప్రజా భవన్ కు ప్రజలు తీసుకొచ్చారని అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వము నుండి, ముఖ్యమంత్రి నుండి లబ్ది చేకూరే సంక్షేమ పథకాలు స్థానిక ప్రజాప్రతినిధి ద్వారా పంపిణీ చేస్తారన్న కనీస జ్ఞానం కూడా లేదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా పాలన కొనసాగుతున్నదన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డిల ఆధ్వర్యంలో ప్రజలకు మేలు జరుగుతున్నదని ఆయన ప్రశంసించారు. మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారని, మానసికంగా దృఢంగా ఉండి తిరిగి ప్రజాభిమానం చురగొనాలని ఆయన కోరారు.

అందుబాటులో గడ్డి విత్తనాలు

వీపనగండ్ల: మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో రైతులకు అందు బాటులో గడ్డి విత్తనాలు ఉన్నాయని మండల పశువైద్యాధికారి శ్యామ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి 500 కేజీలు గడ్డి విత్తనాలు వచ్చాయని అవసరమైన రైతులు పటాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి తీసుకెళ్లాలన్నారు. 5 కేజీల బ్యాగు రూ.130 ఉంటుందన్నారు. రైతులు సద్వినియోగించుకోవాలని సూచించారు.



రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

- రైతులతో ముఖాముఖి అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-వంగూరు

రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని రంగాపూర్ సహకార సంఘ భవనంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి అధ్యక్షతన రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు నిర్మించిన భూములకు రైతు భరోసా వెయ్యకుండా సాగులో ఉన్న ప్రతి రైతుకు 10 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా వేస్తే సర్కారు సొమ్ము దుర్వినియోగం కాదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా సహకార సంఘం అభివృద్ధికి సహకరించి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాలస్వామి, జెడ్పీటీసీ కెవిఎన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పండిత్ రావు, ఎంపీపీ బీమమ్మ, వైస్ ఎంపీపీ సంధ్యారాణి, ఎంపీటీసీ రమేష్ గౌడ్, డైరెక్టర్లు ఆనంద్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజా రంగారావు, మంజుల, బక్కమ్మ, కృష్ణారెడ్డి, లాలు యాదవ్, హరీష్ రెడ్డి, శంకర్ యాదవ్, రాజు తహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, ఏవో తనూజ రాజు, సీఈవో విష్ణుమూర్తి, ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ - తెలకపల్లి



మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన ఏ.ఉదయ్ కుమార్, కె.లాల్ కుమార్ అనే విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజా ప్రతినిధులు అభినందించారు.

రేపటి నుంచి ఎప్‌సెట్ ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ- బిజినేపల్లి

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీ కోసం నిర్వహిస్తున్న ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు మండలంలోని పాలెం వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం నుంచి 8వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన ఉంటుందని ఎప్‌సెట్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.విద్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు ఎప్‌సెట్ ర్యాంకు కార్డు, ఎప్‌సెట్ హాల్‌టికెట్, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ లేదా సమాన విద్యార్హత సర్టిఫికెట్, 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోనోఫైడ్, టీసీ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, స్థానిక ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్‌తో స్లాట్ బుకింగ్‌లో ఇచ్చిన తేదీ, సమయం ప్రకారం వెరిఫికేషన్ కేంద్రంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

'మంత్రి జూపల్లి సహకారంతో అభివృద్ధి'

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని కొల్లాపూర్ పట్టణంలో 12వ వార్డు కౌన్సిలర్ పబ్బ హైమవతి ఎల్లాగౌడ్ అన్నారు. గురువారం ఆమె వార్డులో పర్యటించి ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. నీళ్లు ఎవరెవరికి రావడం లేదో వారికి నీళ్లు వచ్చే విధంగా చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వార్డ్ అభివృద్ధికి రూ.58 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

'సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలి'

నవతెలంగాణ-వెల్దండ

రైతులు ఖరీఫ్ సీజన్లో వారి వారి వ్యవసాయ పొలాలలో వారు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు చెప్పి నమోదు చేసుకోవాలని పెద్దాపూర్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ సూచించారు. గురువారం మండల పరిధిలోని పెద్దాపూర్‌లో ఆయన రైతులు సాగుచేసిన పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించారు. పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలో గల రైతులు పంటల నమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. రైతుల పట్టా పాస్ బుక్‌లోని సర్వే నంబర్ల వారిగా సర్వే నిర్వహింస్తామని ప్రతి రైతు సర్వేకు సహకరించాలని కోరారు. ఇందులో ప్రతి రైతు ఆయా సర్వే నంబర్‌లో గల సాగు చేస్తున్న పంటలను తప్పక నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఉద్యాన పంటలపైన రైతులకు అవగాహన

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నంది వడేమాన్ గ్రామం, మండలంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలపై అవగాహణ, శిక్షణ నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారినీ పంట నమోదు, రైతు బీమా, ఈ కేవైసీ, అదే విధంగా విత్తనాల ఎంపికలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమానికి జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి.చక్రపాణి, కొల్లాపూర్ డివిజన్ ఉద్యాన అధికారి లక్ష్మణ్, వ్యవసాయ అధికారి నీతి, నంది వద్దేమన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మధుప్రియ, యూనిక్ ఇండియా లిమిటెడ్ కంపెనీ డీజీఎం మల్లేశ్వర రావు, ఏరియా మేనేజర్ రాకేష్, క్లస్టర్ ఆఫీసర్ శివరాజు, రైతు సోదరులు పాల్గొన్నారు.


ప్రజా సంక్షేమం కోసం పోరాడుతాం : ఎంపీపీ

నవతెలంగాణ-బిజినేపల్లి

పదవులు లేకున్నా ప్రజాసంక్షేమం కోసం అహర్నిషలు పోరాడుతామని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో గురువారం ఎంపీటీసీ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించి మాట్లాడారు. ప్రజా క్షేత్రంలో రాజకీయ నాయకుడిగా పదవులు రావడం పోవడం సహజమని ప్రజా సమస్యల పట్ల అనునిత్యం నిబద్ధత పనిచేసి పేదలకు న్యాయం చేసిన మన్న తృప్తి సంతోషాన్ని ఇస్తుందన్నారు. అనంతరం అధికారులు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, 19మంది ఎంపీటీసీ సభ్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రమాదేవి, ఎంపీడీవో కతాలప్ప, ఎంపీఓ రాముల నాయక్, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి ఎంపీటీసీలు సుహాసన్ రెడ్డి, ఆంజనేయులు, బత్తిని తిరుపతిరెడ్డి, రాధా తిరుపతిరెడ్డి, సోములమ్మ, రఘుమా రెడ్డి, చీర్లం బాలస్వామి, నాగమ్మ మల్లేష్, ఈర్ల సరోజమ్మ, వేముల తిరుపతయ్య, చంద్రలేఖ, శ్రీశైలం, దేవేంద్రమ్మ, లక్ష్మీ గోపీనాయక్, ఉషన్న, పొట్టల జ్యోతి తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఘాతానికి 15ఏళ్ల బాలుడు మృతి

నవతెలంగాణ-కోడేరు



మండల పరిధిలోని రేకులపల్లి గ్రామం ఒప్పి తాండలో శివమ్మ, మనోహర్ దంపతుల కుమారుడు శివ(15) గ్రామ పంచాయతీలో విద్యుత్ బల్బు పెడు తుండగా పక్కనే ఉన్న 11 కేవి హోల్టేజ్ విద్యుత్ వైర్ తెగి బాలునిపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం శివ తల్లిదండ్రులు శివమ్మ మనోహర్ గ్రామపంచాయతీలో బల్బులు వేసేటందుకు పని చేస్తుండ గా కుమారుడు శివ గ్రామపంచాయతీలో బల్బుపెట్టేటందుకు వెళ్లగా పక్కనే ఉన్న లెవెన్ కె.వి విద్యుత్ వైరు తెగి ప్రమాద వశాత్తు శివపై పడటంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ బల్బులు వేసేటప్పుడు ఎల్సీ తీసుకోకపోవడంతో దీనికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మార్పీఎస్ దీక్ష కరపత్రాల విడుదల

కోడేరు : వర్గీకరణ సాధనకై 7న ఇందిరాపార్కు దగ్గర ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ దీక్ష విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలో వీరపాగ చంద్రబాబు నాయకత్వంలో కరపత్రం ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఇందిరాపార్క్ దగ్గర దీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్షను మాదిగ ఉపకులాలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సల్వాది వెంకటయ్య, మండల నాయకులు ఆది మదన్మోహన్, వై. రాము, వాసు, సాయిరాం, గుట్ట రవి, మిద్దె రామకృష్ణ, మిద్దె రమేష్, ఉన్నారు.

నేడు, రేపు నల్లమలలో మంత్రి జూపల్లి పర్యటన

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధ్యయనం క్షేత్రస్థాయిలో పరిశీలన, పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక, పర్యాటక ప్రదేశాల్లో సౌకర్యాల కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై కసరత్తు చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎకో టెంపుల్, రివర్ టూరిజం, సముహాల అభివృద్ధి, వసతుల కల్పనపై కసరత్తు ప్రారంభించింది. నల్లమల్ల ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల బృందం ఈ నెల 5, 6న నల్లమలలో పర్యటించనుంది. రెండు రోజుల స్టడీ టూర్‌లో భాగంగా పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు తారాసింగ్

నవతెలంగాణ-కందనూలు

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన విద్యా సంస్థల బంద్ నాగర్ కర్నూల్ జిల్లాలో విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు ఎం.తారాసింగ్, జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలును మూసి వేయించి విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో కేంద్ర విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని, నెట్, నీట్ పరీక్షల్లో జరిగిన అవకాతవకలకు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. నీట్ కౌన్సెలింగ్ వెంటనే ఆపేయాలని, ఇటీవల పీహెచ్‌డీ అడ్మిషన్లు భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరి నిబంధన రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని,పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని , ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీని నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, గణేష్, భానుచరణ్, శివ, అభినయ్, నాగర్‌కర్నూల్ తాలూకా అధ్యక్షులు పందెం వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ఆకాష్ రెడ్డి, రామకృష్ణ, బన్నీ, భరత్, కిరణ్ పాల్గొన్నారు.



కందనూలు..

కొల్లాపూర్ రూరల్/పెంట్లవెల్లి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.తరుణ, డివిజన్ కార్యదర్శి శివకుమార్, విద్యార్థి సంఘం నాయకుడు చింతలపల్లి ప్రకాష్ యాదవ్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ పట్టణంతో పాటు, కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నీట్‌లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ చేపట్టిన బంద్‌కు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు యాజమాన్యాలు, విద్యార్థులు సహకరించారని, అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై చలగాటం చేయకుండా విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకుడు బత్తిని రాజు, సీపీఐ(ఎం) నాయకులు జల్లాపురం సురేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, కార్తీక్, మంజునాథ్, కార్తీక్, బన్నీ, శివ, పవన్, సింహాద్రి పాల్గొన్నారు.



పెంట్లవెల్లి..

అచ్చంపేట : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ అచ్చంపేటలో విజయవంతమైంది. బంద్‌కు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సంపూర్ణంగా సహకరించారు. ప్రభుత్వ పాఠశాలలను సైతం విద్యార్థి సంఘాల నాయకులు బంద్ చేయించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, ఎన్ఎస్‌పీఐ జిల్లా నాయకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలలలో తరగతులను బహిష్కరించి బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు స్టాలిన్, దిలీప్ కుమార్, సన్నీ, శేషు, విగ్నేష్, బి.శివుడు, కాసిం, లికేష్, రామ్‌చరణ్, పవన్‌కళ్యాణ్, నాగేష్, ప్రజా సంఘాల నాయకులు బాలస్వామి ఏఐఏడబ్ల్యుయూ, శివరాములు సీఐటీయూ, విద్యార్థులు పాల్గొన్నారు.



అచ్చంపేట..

కల్వకుర్తి టౌన్ : నీట్ పరీక్షలు రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్‌తో విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలో విద్యాసంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, విద్యార్థి సంఘం నాయకులు పరుశరాములు, శేఖర్, లక్ పతి నాయక్ పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలోని పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పాఠశాలల, జూనియర్ కాలేజీలు బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్, నాయకులు మహేష్, రాహుల్, అనిల్, మల్లేష్, నితిన్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండలంలోని అన్ని గ్రామాలలో పాఠశాలలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చింతల నాగరాజు, మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాస్, జె.శివకృష్ణ, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- కలెక్టరేట్‌లోని కార్యాలయాల పరిశీలన
- వసతుల గురించి తెలుసుకొన్న కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని సమీకృత భవనంలోని కార్యాలయాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మొదటి, రెండో అంతస్తులోని వివిధ శాఖల కార్యాలయాలను తనిఖీ చేసి అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. నిర్దేశిత సమయానికి కొంతమంది ఉద్యోగులు మాత్రమే హాజరు కావడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ ఉద్యోగులు సమయానికి హాజరు కావాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనధికారికంగా కార్యాలయాలకు సిబ్బంది గైర్హాజరైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యాలయాలతో పాటు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం అన్ని శాఖల కార్యాలయాల్లో సదుపాయాలు, వసతులు, అవసరాల గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకొన్నారు. సిబ్బందికి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

కలక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సుధాకర్ లాల్ మట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరికి అవగహన కలిగి ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకమని అనుమానిత లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు చేయించి, వ్యాధుల ప్రబలకుండా చూడాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరూ విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, సమయపాలన పాటించి, బాధ్యతతో మెలగాలని ప్రజలకు నిత్యంఅందుబాటులో ఉండాలన్నారు. జ్వర పీడిత లక్షణాలు ఉన్న వారందరూ మీ దగ్గరలోని ఆరోగ్యకేంద్రమునకువెళ్ళి వ్యాధి నిర్ధారణకు రక్తపరీక్షలు చేయించుకోవాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలలో నిద్రించాలి. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డా.రాజశేఖర్, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి నర్సింహ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచులను పరిశీలించి నివేదిక ఇవ్వాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో గతంలో గుర్తించిన ఇసుక రీచ్ లను జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మరోసారి సందర్శించి సరైన నివేదికలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి అధికారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అవసరాలకై గతంలో గుర్తించిన ఇసుక రీచ్ లను పునః సందర్శించి పూర్తిస్థాయి నివేదికలను అందజేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీచ్‌ల లోటుపాట్లు తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా



తెలిపారు. నీటిపారుదల శాఖకు సంబంధించి జరగవలసిన పనులకు ఇసుక కేటాయింపు చేయడం కొరకు ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు . నీటిపారుదల శాఖ మరమ్మతులకు సంబంధించి కావాల్సిన ఇసుక అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో మైన్స్ ఏడి రవీందర్, జిల్లా భూ గర్భ జల అధికారిని రమాదేవి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, డిపిఓ కృష్ణ, టీఎస్ఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలి : కలెక్టర్





సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలక్టరేట్ కార్యాలయ ఆవరణలో కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తిగా దొడ్డి కొమురయ్య తెలంగాణ సమాజానికి సుపరిచితడన్నారు. ఆయన పోరాటం స్ఫూర్తితో తెలంగాణ సమాజం ఆయన చూపిన మార్గాలలో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం పర్యావరణహితం కోసం తయారుచేసిన చేతి సంచులను కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం కలెక్టర్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ ఆలీ అప్సర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మేదర సంఘం రాష్ట్ర నాయకుడు రమాకాంత్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, జిల్లా భూగర్భ జల శాఖాధికారి రమాదేవి, మేదర సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, బుడగ జంగాల నాయకులు హుస్సేన్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

భూమికోసం భుక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో మొట్ట మొదటి అమరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, జిల్లా నాయకుల అశోక్, శివ వర్మ, దశరథ నాయక్, కాశన్న, మధు, నవీన్, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

వెల్దండ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య కురుమ ఆశయ సాధనకు కృషి చేయాలని అజిలాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అజిలాపూర్‌లో కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో యువత రాష్ట్ర నాయకులు కాల వెంకటేష్, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ కలే భీరప్ప కురుమ, నాయకులు కలే మల్లేష్ కురుమ, బండ యాదయ్య కురుమ, బండ జంగయ్య, బండ మల్లేష్ కురుమ, బండ దేవరాజ్, కాలే నిరంజన్, కాలే శ్రీశైలం, కాలె తిరుపతి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-కందనూలు

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జ్ఞాన వికాస భారతి ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు జ్ఞాన వికాస భారతి సేవా సంస్థ చక్కటి కార్యక్ర మాలు చేపడుతుందని అభినందించారు. గతంలో ఎన్సీఎల్పీ కార్యక్రమాన్ని కూడా జ్ఞాన వికాస భారతి నాగర్ కర్నూల్, వంగూరులో విజయవంతంగా నడిపించిందని గుర్తు చేశారు. సంస్థ సేవా నిరతి ని అభినందిస్తూ ప్రధాన కార్యదర్శి సుధారాణిని సత్కరించారు. ప్రతి ఒక్క పౌరుడు తమ బాధ్యతగా తమ పిల్లల పుట్టినరోజునకు తమ యొక్క మ్యారేజ్ డేలు పురస్కరించుకొని తల్లిదండ్రుల వర్ధంతిలు పురస్కరించుకొని ఏదో ఒక విధంగా కచ్చితంగా ప్రతి సంవత్సరం మొక్కలు విరివిగా నాటుతున్నామని స్థానిక స్మశాన వాటికలో గతంలో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా ఎదిగి నీడను ఇచ్చి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మచారి అన్నారు. అనంతరం వాకింగ్ ట్రాక్ అనుసంధానంగా మొక్కలను



నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కావలి శీను , నిజాం, కొండూరి భాస్కర్, బాదం నరేందర్, జ్ఞాన వికాస భారతీ సేవా విభాగం సభ్యులు ప్రగతిజ్యోతి, నాగ ప్రసాద్, సుల్తాన్, మన్యం చారి, వెంకటేష్, జంగయ్య, సంజీవ గౌడ్, బాలస్వామి, సునందనాచారి, రమాదేవి, అమరేశ్వర్ రావు, జగన్‌మోహన్‌రావు, చిన్నయ్య, మల్లేష్, పచ్చిపాల సుబ్బయ్య , కరాటే మాస్టర్ రవీందర్, వాకింగ్ వండర్స్ మురళీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పశు సంపద అభివృద్ధికి కృషి

- వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ రమేష్

నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లాలో పశు సంపద అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ రమేశ్ వెల్లడించారు. గురువారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు. జిల్లాలో ఆవులు 223475, ఎద్దులు 111755, గోర్లు 967926, మేకలు 207403, పందులు 11210, గుర్రాలు 55, కోళ్ళు 2702639 మొత్తం 42,23,423 పశు సంపద ఉన్నట్లు తెలిపారు. ఏడాదికి రూ.67,38,800 విలువ చేసే మందులు ప్రభుత్వం సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ గ్రామాలలో పసి వైద్య సిబ్బంది ద్వారా పశు పోషణ అంశంపైన, పశువులలో వచ్చే వ్యాధి నివారణ వ్యాక్సిన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- కల్వకుర్తి

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా వ్యవసాయ రంగానికి నాణ్యమైన 24గంటల విద్యుత్ అందిస్తున్నామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. చారకొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు విద్యుత్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎక్కడ కూడా విద్యుత్ కోతలు లేవని వర్షాకాలంలో ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఏర్పడితే సరఫరా నిలిచిపోతుందే తప్పా అధికారికంగా ఎలాంటి కోతలు లేవన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నూటికి నూరు శాతం అమలుచేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీధర్ శెట్టి, ఏడీఈ చంద్రశేఖర్ రావు, ఏఈ జానకిరాం, 1104 యూనియన్ నాయకులు రాజు, శేఖర్, శ్రీశైలం, బలరాం నాయక్, వెంకటయ్య, చందు నాయక్, రామ్మోహన్, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకు పదవులతో పనిలేదు : ఎమ్మెల్సీ

తెలకపల్లి : ప్రజలకు సేవ చేసేందుకు పదవులతో పనిలేదని, నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడు నాయకుడిగా గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీడీవో కృష్ణయ్య అధ్యక్షతన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న ఎంపీపీ కొమ్ము మధు, వైస్ ఎంపీపీ విజయనిర్మల, జెడ్పిటిసి సుమిత్ర, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారు లు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా కాజా నజీమ్ అలీ

వెల్దండ : మండల నూతన ప్రత్యేక అధికారిగా కాజా నజీమ్ అలీ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ మండల ప్రత్యేక అధికారిగా పనిచేసిన పత్యానాయక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరిగిన అధికారుల బదిలీలు వరంగల్ జిల్లాకు వెళ్లారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఖజానజీమ్ అలీకి వెల్దండ మండల ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ సంతోష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డిలు సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బుచ్చి రాములు, హేమంత్ రెడ్డి, టైపిస్ట్ పద్మమ్మ, స్టిబంది, తదితరులు ఉన్నారు.



ప్రతి ఫిర్యాదుదారానికి రశీదు ఇవ్వాలి : ఎస్పీ

నవతెలంగాణ- నారాయణపేట

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుని పట్ల మర్యాదగా మాట్లాడాలని వారిపై సానుభూతి చూపుతూ పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించే విధంగా రిసెప్షన్ వర్టికల్ అధికారులు ప్రవర్తించాలని, బాధితుల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదుని ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసి బాధితులకు రసీదు ఇవ్వాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితులలో పెండింగ్‌లో ఉంచకూడదని రిసెప్షన్ అధికారులకు ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్‌లలో రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని వారితో మాట్లాడారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో రోజు వారిగా ఎన్నెన్ని ఫిర్యాదులు వస్తాయి, వాటిని ఎలా స్వీకరిస్తారు, ఎంట్రీ చేయడం, రిసిప్ట్ ఇవ్వడం వారితో ఎలా మాట్లాడుతున్నారు. ఎలాంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తాయి తదితర అంశాలను రిసెప్షన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్‌ల రిసెప్షన్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల అభ్యర్థనలు/ ఫిర్యాదులు/ సమాచారం/ సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి యొక్క పాత్ర కీలకమైనదన్నారు. ప్రతి ఫిర్యాదుకు జవాబుదారీగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రిసెప్షన్ అధికారి బాధితులతో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి పట్ల సానుభూతితో వ్యవహరించాలని తెలిపారు. వ్రాత పూర్వక ఫిర్యాదు విషయంలో ఫిర్యాదును సూక్ష్మంగా చదివి పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం **cctns** లో ఫిర్యాదులోని విషయాలను నమోదు చేయాలన్నారు. ఫిర్యాదుల తీవ్రతను బట్టి వెంటనే స్పందించి ఎస్సై దగ్గరికి గాని తన పై అధికారులకు గాని లేదా ఇతర వర్టికల్ అధికారులకు గాని తెలిపి తగు చర్యలు తీసుకునేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదులను ఎస్‌హెచ్‌వో లేదా ఇంచార్జి అధికారులతో కలిపించి. రిసెప్షన్ వద్ద, పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండునట్లు తాము నిర్వహించే సిస్టం, రికార్డ్సనీ క్రమపద్ధతిలో, లేబులింగ్ చేసి నిర్దేశిత ప్రదేశంలో ఉన్నట్లు అమార్చుకోవడం సులభంగా అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని వారికి సూచించారు. వర్టికల్ విధులపై వృత్తి నైపుణ్యంను మెరుగుపరిచేందుకు శిక్షణ ఇవ్వడం జరిగుతుంది అని అన్నారు. రిసెప్షన్ విధులలో ఎస్‌ఓపీని పాటిస్తూ రిసెప్షన్ విధులలో ఎదురయ్యే సమస్యలను అధికమించేందుకు, రిసెప్షన్ పెర్ఫార్మన్స్‌ను మెరుగుపరిచేందుకు ఎస్పీ తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీసీఆర్బీ ఎస్సై సునీత, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల రిసెప్షన్ అధికారులు, ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన



నవతెలంగాణ-మక్తల్

మండలంలోని మంతన్ గోడ్ గ్రామంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరి గే అనర్థాలు, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం మొదలవాటుకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవు తారని, ఆర్థికం గా కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండా లన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూ రిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామా లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుం దని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబందీ, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగ న్న, కళ్యాణి, రుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కేర్ టేకర్, ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తు

నవతెలంగాణ-ధన్వాడ

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గల హాస్టల్‌లో పని చేయుటకు కేర్ టేకర్, ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని అంజలీ దేవి మండల విద్యాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేర్ టేకర్‌కు విద్యార్హత డిగ్రీ, **D.Ed / B.Ed.** అదేవిధంగా ఏఎన్ఎమ్‌కు ఇంటర్మీడియట్, ఏఎన్ఎం ట్రెనింగ్ సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులు మండల వనరుల కేంద్రం ధన్వాడలో జూన్ 9 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మండల ప్రత్యేక అధికారిగా వెంకటరమణ

నవతెలంగాణ-గట్టు



మండలంలోని ఎంపీటీసీలు, ఎంపీపీ ఈనెల 3న పదవులు ముగియడంతో గురువారం నుంచి మండల స్పెషల్ అధికారి బాధ్యతలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారి లేబర్ ఆఫీసర్ వెంకటరమణ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాలలోని గ్రామాల ను పర్యటిస్తానన్నారు ఇటువంటి ప్రజలకు ఇబ్బంది రాకుండా చూస్తానని ఆయన తెలియచేశారు. ఆయనతోపాటు ఎంపీడీవో చెన్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీకి సన్మానం



నవతెలంగాణ-గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టు ఎంపీపీ విజయ్‌కుమార్‌కు అదేవిధంగా గట్టు జడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడుకు గురువారం ఈనెల 3న వారి యొక్క పదవులు ముగియడంతో ఎమ్మెల్యే వారికి శాలువా మెమొంటుతో ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు గట్టు మండల సీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, గట్టు సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాజీ హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ యువ నాయకులు సంతోష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

పట్టుబడిన అక్రమ డీజిల్

నవ తెలంగాణ-ఊట్కూర్



ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన డీజీల్ డ్రమ్‌లను సివిల్ సప్లై ట్రాన్స్ స్పోర్ట్స్ అధికారులు పట్టిన సంఘటన మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సివిల్ సప్లై ట్రాన్స్ ఫోర్స్.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి.. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ్, వెంకట్ రెడ్డి ఇంట్లోలో అక్రమంగా డీజిల్ డ్రమ్ములు ఉన్నట్లు పక్క సమాచారం అందుకున్న సివిల్ సప్లై ట్రాన్స్ ఫోర్స్ అధికారులు వారి ఇంట్లో పై తనిఖీ చేయగా డీజిల్ డ్రమ్ములు 9 ఉండగా వాటిలో కొలతలు చేయగా 1420.00 లీటర్లు డీజిల్ ఉన్నట్లు గుర్తించారు పంచినామ నిర్వహించి పట్టుబడిన డీజిల్‌ను ఊట్కూర్‌లోని ఇండియా డీజిల్ ఎలో భద్రపరిచినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం







నవ తెలంగాణ-నారాయణపేట

నీట్, నెట్ పేపర్ల లీకేజీలను నిరశిస్తూ దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో బంద్ విజయవంతం అయిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయద్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో భారత్ బంద్, విద్యసంస్థల బంద్ సందర్భంగా ప్రైవేట్ కళాశాలలు, స్కూల్స్ సంపూర్ణంగా ముందే బంద్ ప్రకటించడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హై స్కూల్స్ తెరిచి ఉండడంతో క్లాసులను బైకాట్ చేశారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టత్మకంగా, చిత్తశుద్ధితో నిర్వహించాల్సిన ఎగ్జామ్ నీట్, నెట్ దేశంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల నెట్, నీట్ పేపర్లు లీకేజీలు కావడం అంటేనే పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నతమైన చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందనేది స్పష్టంగా అర్థమైతున్నది. నీట్ పాసై ఎంబీబీఎస్ లాంటి చదువులు చదవాలని ఎన్నో ఆశలు పెట్టుకొని కష్టపడి, ఏండ్ల తరబడి లక్షల రూపాయలు అప్పులు చేసి మరి కోచింగ్లు తీసుకొని చదువులు చదివితే కేంద్ర ప్రభుత్వం ప్రైవెట్ సంస్థలకు (ఎన్‌టిఏ) లాంటి సంస్థలు ఇటువటి ఎగ్జామ్స్ నిర్వహించాలని అప్ప చెప్పడంతో ఆ సంస్థ వాళ్ళ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ లికేజీలు చేస్తున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పేపర్ లీకులకు కారణమైన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేసి పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనీ, నీకు ఎగ్జామ్ రాసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. ఈరోజు దేశవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా నారాయణపేట జిల్లావ్యాప్తంగా బందుకు మద్దతు తెలుపుతూ ముందస్తు బంధు ప్రకటిస్తూ ప్రకటించి బందు పాటించిన ప్రైవేటు స్కూల్స్, కాలేజీల యాజమాన్యులకు విద్యార్థి సంఘాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నారాయణపేట మండలం పరిధిలోని గ్రామాలలో కోటకొండ, తిరుమలాపూర్, అభంగాపూర్, బండగుండా, బొమ్మను పాడు, అప్పంపల్లి, అప్పిరెడ్డిపల్లి, కొల్లంపల్లి, చిన్న జెత్రం, జాజాపూర్, బోయిన్పల్లి లక్ష్మీపూర్, బోయిన్పల్లి తండా గ్రామాల స్కూల్‌లలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు కృష్ణ రాజు, సురేష్, పవన్, మహేష్, లక్ష్మణ్, సలియన్, సలీం, ప్రశాంత్, శ్రీకాంత్, రాము, శ్రీకాంత్, రియాజ్, విక్టర్ పాల్, గణేష్, నరేష్, భాను, శివ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు పరశురాం, గణేష్, రాకేష్, సమీర్, మల్లేష్, పీవైఎల్ జిల్లా కమిటీ సభ్యులు బాలకృష్ణ గౌడ్ అన్నారు. పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో నీట్ నేట్ మీ పేపర్ల లీకేజీ నిరసిస్తూ విద్యా సంస్థల బంధు పిలుపులో భాగంగా మండల పరిధిలోని పులిమామిడి, బిజ్వార్ చిన్న పొర్ల, ఎడివెల్లి పెద్ద పొర్ల గ్రామాలలోని పాఠశాలలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ నెట్ పరీక్ష నిర్వహణను ఎన్‌టిఏ సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమైనందున ఎన్టీఆర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డబ్బు ఉన్నవారికి విద్య కొనగలిగిన వాడికి పరీక్షలు ఫలితాలు అనే విధంగా ప్రభుత్వం అలసత్వం వహించిందన్నారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని నింపే విధంగా నీట్ పరీక్షలను మళ్లీ నిర్వహించాలన్నారు. లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నరేష్, రాజు, పాల్గొన్నారు.

ధన్వాడ : మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు బాలు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు దామోదర్, మండల నాయకులు మహేష్ దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌లో భాగంగా ధన్వాడ మండలం కేంద్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ హైస్కూల్, బై కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.డుతూ పరీక్ష రాసిన నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేత ఆపాలి.యూనివర్సిటీ కేంద్రాల్లోని విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి,నీట్ పరీక్ష పేపర్ రద్దు చేసి,మళ్ళి నిర్వహించాలని, ఎన్‌టీఏను రద్దు చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్రాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న మోదీ. నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలి. నెట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి. దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలి. ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులను నియంత్రించాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్‌టీఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జామ్‌ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని, కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధన్వాడలో పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ మండల నాయకులు మహేష్, రాజశేఖర్, కురుమూర్తి పాల్గొన్నారు.

మక్తల్ : నెట్ నీట్ పేపర్ల లీకేజీని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు, ఎన్ఎస్‌యూఐల ఆధ్వర్యంలో మక్తల్‌లో ప్రైవేటు, ప్రభుత్వ విద్య సంస్థలను బంద్ ను విజయవంతం అయ్యింది. విద్యార్థులను ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అఫ్రోజ్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని విద్యారంగాన్ని ప్రతిష్టత్మకంగా, పకడ్బందీగా నిర్వహించే ఎగ్జామ్ నీట్, నెట్ అయితే దేశంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల నెట్ నీట్ పేపర్‌లు లికేజి చేయడం అంటేనే పేద, మధ్య తరగతి కుటుంబల విద్యార్థులు ఉన్నతమైన చదువులకు దూరం చేయడంలో భాగంగానే ఇవన్నీ జరుగుతున్నాయి. నీట్ నెట్ ఎంబీబీఎస్, లాంటి చదువులు చదవాలని ఎన్నో ఆశలు పెట్టుకొని కష్టపడి చదువులు కొనసాగిస్తున్నారు. నీట్ ఎగ్జామ్ కోసం సంత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకొని దాని కోసమే లక్షల రూపాయలు ఖర్చుపెట్టుకొని అప్పులు చేసి చదివిస్తే ప్రభుత్వాలు చాలా నిర్లక్ష్యంగా ఉంటే ప్రైవెట్ సంస్థలకు ఎన్‌టీఏ లాంటి సంస్థలు ఇటువంటి ఎగ్జామ్స్ నిర్వహించాలని అప్పాజెప్పడం వల్ల ఆ సంస్థల వాళ్ళు ఇస్తానుసరంగా వ్యవహరించి ఇలా లికేజిల వ్యవహారం కొనసాగిస్తున్నారు. వీటి వల్ల మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులుకు దూరం అవుతున్నారు. కాబట్టి లీక్ కారణమైన యన్.టి.ఏ సంస్థను రద్దు చేయాలనీ, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనీ, దేశవ్యాప్తంగా మూతబడిన పాఠశాలను కొనసాగించాలని అనే డిమాండ్స్ చేశారూ లేని యెడల మా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శేఖర అఖిల, గోవిందమ్మా, సంగీత, స్వాతి, పౌర్ణమి, అజయ్, రాకేష్, గణేష్, అనూష, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హర్షవర్ధన్, సాయి కుమార్, నరేష్ కుమార్, సురేష్, రమేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు షకీల్, అరవింద్, శివ, మణికంత, నాగరాజ్, నర్సింహులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం బంద్ చేయించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆశన్న మాట్లాడుతూ జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ తప్పిదాల వల్ల దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. జాతీయస్థాయి పరీక్షల విషయంలో 4లక్షల నుండి 10లక్షల రూపాయలు వెచ్చించి ప్రశ్న పత్రాలను కొనుగోలు చేసిన ధనవంతుల పిల్లలు అధిక మార్కులు పొందారని, ఇలాంటి తప్పిదాల వల్ల బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కష్టపడి చదివిన పరీక్షల్లో అర్హతను సాధించలేకపోతున్నారన్నారు. ఎన్టిఏ సంస్థ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ పరీక్షల నిర్వహణ విషయంలో జరిగిన అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని, దేశంలో విద్యా వ్యవస్థను కాపాడి విద్యార్థులకు న్యాయం చేయాలని, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు, సిద్దయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, కార్తీక్, శీను, రమేష్, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

లింగనవాయిలో..

నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి నిరసనగా విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని పాఠశాలలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న, తదితరులు పాల్గొన్నారు.





మనం చేసిన పనులే గుర్తింపు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ -నారాయణపేట

ప్రజా ప్రతినిధిగా ప్రజల మన్ననలు అందుకున్న జడ్పీటీసీ, ఎంపీపీలు పదవి కాలం పూర్తయిన ప్రజల గుండెల్లో ఉంటారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జడ్పీ చైర్మన్ వనజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. మొదటగా వ్యవసాయ శాఖ వారు ప్రగతిని వినిపించారు. విద్యుత్ విద్య వైద్య ఆరోగ్య శాఖ వారి ప్రగతిని సభకు వినిపించారు. ఊట్కూరులో డాక్టర్ లేడని జడ్పీటీసీలు అశోక్ గౌడ్ తెలిపారు. నర్వ మండలానికి అంబులెన్స్ కావాలని నర్వ మండల జడ్పీటీసీలు జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవీకాలం పూర్తి చేసుకున్న జడ్పీటీసీలు, ఎంపీపీలు వదిలి వెళ్ళడం బాధాకరంగా ఉందన్నారు. మీరు లేకపోయినా రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. జిల్లాలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం రాబోయే రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. ఏ సమస్య ఉన్న సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఊట్కూరులో కెనాల్ రిజర్వాయర్ స్టోరేజ్ కావాలని జడ్పీటీసీ కోరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు మాట్లాడుతూ తమకు ఐదు సంవత్సరాలు పాటు సహకరించిన అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్‌ను అదనపు కలెక్టర్ మాయాంకుమిత్తల్, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు అదనపు కలెక్టర్‌ను, ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ గౌని సురేఖ, నర్వ జడ్పీటీసీ జ్యోతి, మగనూర్ జడ్పీటీసీ వెంకటయ్య, ఉట్కూరు జడ్పీటీసీ అశోక్ గౌడ్, నారాయణపేట జడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్, మద్దూర్ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, కోస్గి జడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు యం ఏ.వహీద్, తాజుద్దీన్, ఇంచార్జి జెడ్పి సీఈవో రాజేశ్వరి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కాలేజీల్లో 2024-25, 2025-26 విద్యా సంవత్సరంలో ఎన్‌సీవీటీ ప్యాట్రన్ క్రింద ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సులలో మిగిలిన సీట్స్ నందు ప్రవేశాలకు రెండవ విడత దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ ఎస్‌వివి.సత్య నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అడ్మిషన్ కొరకు అందుబాటులో ఉన్న ట్రేడ్స్ వివరాలు ఎలెక్ట్రిషియాన్, ఫిట్టర, డ్రాప్స్ మెన్ సివిల్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ రెండు సంవత్సరాల కోర్సులు, డీజిల్ మెకానిక్, కోప సంవత్సరం కోర్స్‌లు గలవాని, జూలై 1 నాటికి 14 సంవత్సరాలు నిండి, ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థులు గురువారం నుంచి 15 వరకు **https://iti.telangana.gov.in** నందు 100 రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు అప్లికేషన్ తిరస్కరణకు గురి కాకుండా క్రింద తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ ప్రయోజనాలు, ట్రైనీ వెరిఫికేషన్ కొరకు విద్యార్థులు తప్పనిసరిగా తమ సొంత మొబైల్ ఫోన్ నెంబరు, ఈమెయిల్ ఐడి, ఆధార్ కార్డు మాత్రమే ఉపయోగించాలి. ఆన్లైన్లో అప్లోడ్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఎస్ఎస్‌సి మేమో 1 నుండి 10వ తరగతి వరకు చదివిన బోన ఫైడ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్స్ అన్నీ ఒరిజినల్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. 2024లో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు మాత్రం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సంతకం చేసిన షార్ట్ మెమో మాత్రమే అప్లోడ్ చేయాలని అదనపు సమాచారం కోసం 9110523925, 9885249516 నంబర్లను సంప్రదించాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : పి.రాజు

నవ తెలంగాణ- నారాయణపేట



అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ఎస్‌హెచ్‌ఓ పి.రాజు అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్‌హెచ్ ఓగా పీ.రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు జోగు లాంబ గద్వాల జిల్లా ఎస్బీ ఎస్ఐగా విధులు నిర్వర్తించి బదిలీపై దామరగిద్దకు వచ్చారు. దామరగిద్దలో ఇదివరకు ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వర్తించిన ఎస్సై వసంత నారాయణపేట విఆర్‌కు బదిలీ అయ్యారు. దామరగిద్ద ఎస్‌హెచ్‌ఓ బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ విధులు నిర్వర్తించాలని సూచిం చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ దామరగిద్ద మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగు తుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రాజెక్టులపై మంత్రుల సమీక్ష

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పనుల పురోగతి, భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, తదితర అంశాల వారీగా డా. బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా సమీక్ష ప్రాజెక్టలపై సమగ్ర నివేదిక అందజేయాలనే ఆదేశం సమీక్షలో పాల్గొన్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, రామ్మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, పర్ణిక రెడ్డి, వీర్లపల్లి శంకర్, వంశీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘారెడ్డి హాజరైన సాగునీటి శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (జనరల్) అనిల్ కుమార్, ఈఎన్సీ (ఓఅండ్ఎం) నాగేంద్ర రావు, సీఈలు విజయభాస్కర్ రెడ్డి, రఘునాథ రావు, బీవీ.రమణ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ



జోగులాంబ గద్వాల : పాత హౌసింగ్ బోర్డు 18వ వార్డులో మన వార్డు మన శుభ్రత మన ఆరో గ్యంపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక కాలనీవాసుల ఆధ్వర్యంలో మన వార్డు మన శుభ్రత మన ఆరోగ్యంపై ఉదయం 6 నుంచి 7గంటల వరకు 18వ వార్డు ఇంటింటి ప్రచారాన్ని పరిసరాల శుభ్రత గురించి కానీ వాసులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదని రోడ్లపైన గాని డ్రైనేజీలలో గాని పార్కు బయట వేయరాద మున్సిపాలిటీ బండి వచ్చినప్పుడు ఉదయం వేయాలని పరిసరాలు శుభ్రంగా ఉంటే మనకు ఆరోగ్యం బాగుంటుం దని లేకపోతే డెంగు, మలేరియా రకరకాల వ్యాధులతో మనం చాలా బాధలు కలుగుతాయని, అవగాహన చెబుతూ కాలనీ వాసులకు ప్రతి ఇంటికి ఒక మొక్క చొప్పున నాటాలన్నారు. కార్యక్రమంలో ఎండీ.హుస్సేన్, మోహన్ రెడ్డి, ఆశీర్వాదం, భాస్కర్ రెడ్డి, కృష్ణయ్య, వెంకటేష్, వీరేష్, మద్దిలేటి, రమేష్, సైదులు, రాముడు, శ్రీధర్ రెడ్డి, దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు టెంకాయల చంటి పాల్గొన్నారు.

నీటిపారుదల శాఖలో లస్కర్ పాత్ర కీలకం

- డిప్యూటీ డీఈ శ్రీనివాసులు



నవతెలంగాణ ఉండవల్లి

నీటిపారుదల శాఖలో లస్కర్ పాత్ర కీలకమైనదని డిప్యూటీ డీ ఈ శ్రీనివాసులు అన్నారు. గురువారం ఏ బూడిదిపాడు సబ్ డివిజన్ పరిధిలోని పదవి విరమణ పొందిన మద్దిలేటి నరసింహులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రశంసలు కురిపించారు. రైతులకు అధికారులకు వారిదిలాగ లస్కరు పాత్ర ఉంటుందని పేర్కొ న్నారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పింఛన్ ఉత్తర్వులు అధికారులు జారీ చేశారు. చిన్న ఉద్యోగమైన బాధ్యత చేసిన లస్కర్లను గుర్తించి అధికారుల చుట్టూ కార్యాలు చుట్టూ తిప్పిచ్చుకోకుండా పింఛను సొమ్ము పొందేందుకు ఇరిగేషన్ అధికారులు పింఛను పత్రాలను వారి చేతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నరసింహారెడ్డి ఆయా మండలాల్లోని ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : ఎంఆర్‌పీఎస్

నవతెలంగాణ - ధరూర్

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పింఛన్ రూ.6000లు, వృద్ధులు,వితంతువులు ఒంటరి మహిళలకు రూ.4000లు పెంచుతామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇందుకు ఎం ఆర్ పీ ఎస్ వీఎచ్ పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మ ఈ నెల 5వ తేదిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మహాధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ మండలాల పరిధిలోని గద్వాల బస్టాండ్లో వైఎస్ఆర్ సర్కిల్ నుంచి బారి ఎత్తున వికలాంగులు, వృద్ధులు,వితంతువులు ఒంటరి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాధర్నా విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విక లాంగుల పింఛన్ రూ.6వేలు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పింఛన్‌ను రూ.4000 పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న ఇంకా అమలుచేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే పెంచి ఇచ్చే పింఛన్‌ను అమలు చేయాలని ఎం ఆర్ పీ ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు

- ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరి నుండి చిన్నారులకు విముక్తి కల్గించి వారి జీవితాలలో వెలుగులు నింపడం మనందరి బాధ్యత అని, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్పీ టీ. శ్రీనివాస రావు తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హల్‌లో ఆపరేషన్ ముస్కాన్ 10వ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను, స్కూల్స్ డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించడం, భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 పనితీరుపై చర్చించడం జరిగింది. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధి లాగా మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పరిధిలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, తల్లి తండ్రులు తమ పిల్లలను స్కూల్ కు పంపకుండా పత్తి పొలాలలో పనులు చేయించడం వల్ల వాళ్ళ బంగారు భవిష్యత్‌ను వారే నియత్రించినట్లు అవుతుందని, ఆ విషయన్ని తల్లీ దండ్రులు గమనించాలని కోరారు . బాలికల మిస్సింగ్ కేసులు జరిగితే పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టి చేదించడం జరుగుతుందని పేర్కొ న్నారు. జిల్లా లో చిన్నారుల కోసం పని చేసే వివిధ శాఖల అధికారులు కూడా తరచూ పాఠశాలలు, కళాశాలలు సందర్శించి బాల్య వివాహాలు, ఎలో ప్మెంట్, స్కూల్ డ్రాప్ ఔట్ జరగడం వల్ల కలిగే నష్టల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్కూల్ డ్రాప్ ఔట్ అయిన చిన్నారుల తల్లీదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలు "ఆపరేషన్ ముస్కాన్-10" ద్వారా నిరాశ్రయులైన పిల్లలను భిక్షాటనలో చిక్కుకున్న పిల్లలు మరియు బాలకార్మికులను బలవంతంగా రక్షించడం,పునరావాసం కల్పించడం లక్ష్యంగా 1 జూలై 2024 నుంచి 31 జూలై 2024 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఇందుకోసం ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, నలుగురు పోలీసు కానిస్టేబుల్‌లు ఉండేలా (ఒక మహిళా పోలీసు హెడ్ కానిస్టేబుల్‌తో సహా) ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని , చిన్నారుల కోసం పని చేసే వివిధ శాఖల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పని చేసి అనాథ పిల్లలను చేరదియడం తో పాటు వెట్టి చాకిరి నుండీ విముక్తి కల్పించాలని అన్నారు . చిన్నారుల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వా శాఖల తో పాటు తల్లీ దండ్రులకు, బాధ్యతా గల ప్రతి పౌరుని కి ఉందన్న విషయన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. అనంతరం అందుకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, సభ్యులు జయబారతి , సైలజ, జిల్లా లేబర్ డిపార్ట్మెంట్ అధికారి మహేశ్ కుమార్ , ముస్కాన్ టీమ్ ఇంచార్జి ఎస్సై కేశవ రావు, పోలీస్ సిబ్బంది డీ.ఈ.ఓ ఆఫీస్ అధికారి వేంకటేశ్వర రావు, వైద్య శాఖ అధికారి రాజు, ఆర్డీఓ ఆఫీస్ ఏ.ఓ విజయ్ కుమార్, డీసీపీఓ నర్సింహ, పలు ఎన్‌జీఓ సంఘాల అధికారులు పాల్గొన్నారు.

ఆకస్మతిగా ఆర్‌ఎంపీ క్లినిక్‌ల తనిఖీ



గట్టు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ శశికళ , ఉప- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్కే సిద్దప్ప మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జీ. స్రవంతి, కె. మధుసూదన్ రెడ్డి , డీ వై డీ ఈ ఎం ఓ ఎంఓ గట్టు మండలం ,గట్టు గ్రామం, బలిగెర , మాచర్ల గ్రామం లోని ఆర్‌ఎంపీలు నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బల్గేరా గ్రామంలో ఎస్ .కేశవ నాయుడు , అన్ రిజిస్టర్ ప్రాక్టీషనర్, సాక్షి పాలి క్లినిక్ " అనే పేరుతో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 రూల్స్-2011 ప్రకారం ఎటువంటి రిజిస్ట్రేషన్ చేసుకోకుండా " సాక్షి పాలి క్లినిక్" నిర్వహిస్తున్నారు.. ఈ పాలి క్లినిక్ లో ఆక్సిజన్ సిలిండర్లు , బేబీ బెడ్ మీద ఆక్సిజన్ శాతాన్ని కొలిచే మిషన్) మిషన్ , 5 బెడ్స్, ఐ వి స్టాండ్స్, అధిక మొత్తంలో మెడిసిన్స్ (మినీ ఫార్మసీ) ప్రవేట్ హాస్పిటల్స్ కు రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ప్రైవేటు ల్యాబ్స్ కు రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ఉండడము, ఈ వ్యక్తికి అల్లోపతి ప్రాక్టీస్ చేసేందుకు ఎటువంటి అర్హత లేనందువల్ల, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా"" సాక్షి పాలి క్లినిక్"" నిర్వహిస్తున్నందున, జిల్లా అధికారులు ఈ క్లినిక్‌ని మూసివేశారు. బల్గేరా గ్రామంలో 'నర్సింలు' నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రంలో అధిక మొత్తంలో యాంటీబయాటిక్స్ పెయిన్ కిల్లర్స్ , ఇంజక్షన్స్ , సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్, నేబలైజర్, అధిక మొత్తంలో మెడిసిన్స్ ఉండడంతో ఈ మెడిసిన్ని సీజ్ చేశారు. ఇకపై ప్రథమ చికిత్స ప్రకారం చికిత్సలు నిర్వహించకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందించినట్లయితే క్రిమినల్ కేస్ బుక్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గట్టులో రాఘవేంద్ర నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రంలో వాడిన సిరంజిలు సూదులు, కాటన్, గ్లూకోజ్ బాటిళ్లు, వైల్స్, అంపుల్స్, అన్ని ఒకటే బాక్స్ లో వేశారు. వీటిని అన్నిటిని బయో మెడికల్ వేస్టేజ్ ప్రకారం డిస్కార్డు చేయవలసిందిగా ఆదేశించారు. లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారము చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు హెచ్చరించారు.

పీసీసీ సంపత్‌కుమార్‌కు ఇవ్వాలని నిరసన

గట్టు : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ పదవి దళిత సామాజిక మాదిగ డాక్టర్ సంపత్ కుమార్‌కు ఇవ్వాలని మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నాయకులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గట్టు,గోపాల్ నరసింహ,భాస్కర్, రాముడు , గొర్లఖాన్ దొడ్డి , వసంతు , తప్పెట్లమోర్స్, శీను , వీరేష్, మోష , ప్రభుదాస్, గోపాల్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి రూ. 50వేల విరాళం



గట్టు : మల్దకల్ మండలం వాల్మీకి ఆలయ నిర్మాణానికి నిర్మాణంకు గట్టు మండలం మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు రూ. 50 వేలు విరాళం అందించారు. మల్దకల్ మండలం వారు ఆయనను వాల్మీకి గుడిని నిర్మాణానికి ఆర్థిక సంఘం చేయాలని కోరగా రూ. 50లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం మల్దకల్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఏను రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అసమర్థ ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కన్వీనర్ జీ . శివకుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలో పీజీ పాలిటెక్నిక్ , ఐటీఐ , డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో పరీక్షలు నిర్వహించే (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ఎన్‌టీఏని వెంటనే రద్దు చేయాలని పేపర్ లీకేజీకి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జాతీయస్థాయిలో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్ష పేపర్ల లీకేజీ వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సరైనది కాదన్నారు పరీక్ష నిర్వహణలో దారుణంగా విఫలమైన ఎన్‌టీఏపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, విద్యార్థుల విలువైన సమయం, ఆదాయాన్ని నష్టం చేకూర్చినందువల్ల నీట్ నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నీటి నెట్ పరీక్షలను వెంటనే రద్దు చేసి తిరిగి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని గతంలో మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వాలకి అడ్మిషన్లు చేసుకునే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు విద్యను ఉమ్మడి జాబితాలో కాకుండా రాష్ట్ర జాబితాలోకి చేర్చాలని రాష్ట్రాల హక్కులను కాల రాయకుండా రాష్ట్ర ప్రభుత్వాలకే అడ్మిషన్లు చేపట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులను పెట్టి ఆందోళనలను ఉక్కు పాదంతో అణచివేస్తున్నారు తప్పా బాధిత విద్యార్థులకు న్యాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని, విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామిక వాతావరణానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో పాఠశాలల మూసివేతకు చర్యలు తీసుకుంటున్నారని, ఇది సరైనది కాదని, నూతన ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ కు స్వచ్ఛందంగా సహకరించిన ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శైలేష్ కుమార్ నిఖిల్ వినోద్ కుమార్ రాజు నరేష్ , డీవైఎఫ్ఐ నాయకులు ఉప్పేర్ అంజి, వెంకట్రాజ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన..

నవతెలంగాణ - ఉండవల్లి

ప్రయివేటు ప్రభుత్వ విద్యార్థులు బంద్‌కు సంపూర్ణ సహకారాలు అందించారు. గురు వారం ప్రైయివేటు , ప్రభుత్వ విద్యా సంస్థలు బంద్ పాటించాయి. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు , ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పరుశురాముడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మనపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలను విద్యార్థులతో ర్యాలీగా నిరసన తెలిపారు. కేంద్ర విద్య మంత్రి వెంటనే మంత్రి పదవి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజ్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎండీ సిరాజు మహేష్ భరత్ శివ రాముడు మాలిక్ భాష , ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కిరణ్ విద్యార్థి సంఘాల నాయకుడు శివ , రాముడు , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ నాయకత్వంలోనే గద్వాల అభివృద్ధి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పదవీకాలం పూర్తి కావడంతో గద్వాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో పరిపాలించడం జరిగిందని, ఎవరి వల్ల సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్లలో కేసీఆర్ పాలనలోనే గద్వాల నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయం, విద్యా వైద్య గ్రామీణ అభివృద్ధి పల్లె ప్రకృతి వనాలు ఇలా అనేకమైన కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అందించి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథ కాలను అందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలతో గ్రామాలలో మంచి సీసీ రోడ్డులు డ్రైనేజీ నిర్మాణాలు డంపింగ్ యార్డు స్మశాన వాటికలు రైతు వేదికలు ఇలా అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను చేసుకొని గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి సాధ్యం కావడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా నన్ను మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఐదేళ్లపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామాల అభివృద్ధి కోసం కృషిచేసిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ, పీడనలు లేని .. సమాజం కోసం పోరాటం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో దోపిడీ పీడన లేని సమాజం కోసం పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య భూస్వామ్య వ్యవస్థను కూల్చడం దోపిడీ పీడన లేని వ్యవస్థ కోసం ప్రాణ త్యాగం చేశారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వాములు చేస్తున్న దోపిడీ పీడన విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటిత పరిచి వారిలో చైతన్యం నింపి పోరాటాలు చేశారన్నారు. భూస్వాములు చేస్తున్న దోపిడీ పీడన లకు వ్యతిరేకంగా పీడితుల పక్షాన ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు భూమి కేంద్రీకృతమై అసమానతలు వేగంగా పెరిగాయని, సహజ వనరులు కేవలం కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నాయని, దీంతో సమాజంలో అసమానతలు పెరిగి ఆకలి , దారిద్ర్యం , నిరుద్యోగం తీవ్ర రూపం దాల్చాయని అన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించిన ప్రతిసారి మతోన్మాదులు ప్రజా సమస్యలను పక్కదారి పట్టించి పెట్టుబడిదారుల ఖజానాలను నింపుతున్నారని అన్నారు. కొమరయ్య స్ఫూర్తితో దోపిడీ పీడన లేని సమాజం కోసం సహజ వనరులన్నీ సమాజం అందరికీ సమానంగా పంపిణీ చేయడం కోసం జరిగే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పేర్ అంజి, శివ , సీఐటీయూ నాయకులు హనిమి అంజనేయులు , వెంకటన్న , ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్ కుమార్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరుకపై నిరసనగా ధరూర్ మండల్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యేను చేర్చుకోవద్దని ధరూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన చేశారు. ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి విన్నవించేది ఒక్కటే గద్వాల్ లో కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణం రెండు బంగ్లాలే అటువంటి దురాచక నాయకులను మన పార్టీలో చేర్చుకుంటే మన పార్టీకి ఎంతో చెడ్డ పేరు వస్తుందని, ఇలాంటి వారిని చేర్చుకోవద్దని మండల నాయకులు కార్యకర్తలు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ నాయకులు డిఆర్ శ్రీధర్, జాంపల్లి వేంకటేశ్వర రెడ్డి, సీసాల వెంకట్ రెడ్డి, కుర్వ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్ తదితర కాంగ్రెస్ నాయకుల ధరూర్ మండలం వివిధ గ్రామాల సర్పంచులు చిన్నపాడు ఆంజనేయులు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాంపల్లీ వెంకట్రామి రెడ్డి, పోస్ట్. వెంకటన్న, పరుషరాము, లాజర్ దేవన్న, గోసి గోవింద్, రాములు, నాగరాజు కుండ సత్యం, మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవద్దంటూ నిరసన..

గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ అభిమానులు కార్యక్తలు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఎట్టి పరిస్థితుల్లో ఎ మ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవొద్దంటూ అందోళన చేపట్టారు. సరితా తిరుపతయ్యకు ఆ పార్టీ నాయ కులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని రోడ్డుపై సరితాతిరుపతయ్య అభిమాని హెచ్. కృష్ణ పెట్రోల్ పోసుకొని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ లోకి రాకూడదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, గుంతబాయ్ శ్రీను, చింతలకుంట గోవర్ధన్, శేషాద్రి, మునెప్ప నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకలు మరియు గ్రామ నాయకులు సరితమ్మా అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



గట్టు : గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు కోరారు. గురువారం గట్టు మండలంలో కేంద్రంలోని మండల పరిషత్ ఆవరణంలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇం దులో భాగంగా మండల కేం ద్రంలో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి గ్రామంలో అభివృద్ధి సాధించే విధంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు అదరపు కలెక్టర్ నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ ద్వారా దేశంలోని 500 మండలాలను వెనుకబడిన మండలాలుగా గుర్తించడం జరిగిందని, ఇందులో గట్టు మండలాన్ని కూడా వెనుకబడిన మండలంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు 6 అంశాలపై అభివృద్ధి పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు, బాలింతలకు పౌష్టిక ాహారం, మండలంలోని గ్రామాలలో 30 సంవత్సరాలకు పైబడిన వారిలో రక్తపోటు, మధుమేహం వ్యాధులను గుర్తించడం, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేయడం, మహిళా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ 100 శాతం అందజేయనున్నట్లు తెలిపారు. గట్టు మండలంలో వైద్య విద్య ఆరోగ్యం వ్యవసాయ రంగాలలో అభివృద్ధి పరిచే ందుకు సంబంధిత అధికారులు సమన్వ యంతో కృషి చేయాన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి, కొత్తగా ఏర్పడే మహిళా సంఘాలకు ఆర్థిక అభివృద్ధి కోసం రుణాలను మంజూరు చే యడం జరుగుతుందన్నారు.గ్రామాలలో గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రత్యేక చరచూపాలన్నారు.ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం తది తర అంశాలపై వైద్య శాఖ ఆధ్వర్యంలో స్కిట్ నిర్వహించి అవగాహన కల్పించారు. టీచ్ ఫర్ చేంజ్, భవిష్య భారత్ అనే స్వచ్ఛంద సంస్థలు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు పనిచేయడం జరుగుతుందని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, వైద్య విద్య శాఖల అధికారులు, ఎంపీడీవో చెన్నయ్య అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులైన మాజీ ఎంపీపీ విజయ్, కుమార్ జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంత నాయుడు వివిధ గ్రామాల నుంచి ఎంపీటీసీలు, మండల అధి.కారులు , పంచాయతీ కార్యదర్శులు, పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల



నవతెలంగాణ - హన్వాడ

మండలంలో ఈ నెల 7న హైదరాబాద్ రవీంద్ర భారతిలో దండోరారజితోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ జంబులయ్య పేర్కొ న్నారు. కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపూలు శ్రీనివాసులు హాజరై ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసిన ఈ పాలకులకు చీమకు ట్టినట్లైనా లేదని అన్నారు. ఎవరు అడగని కాశ్మీర్ సమస్యను పరిష్కారం చేశారని, ఎవరు అడగని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు చేశారని, 30 సంవత్సరాలుగా అనేక పోరాటాలు, ధర్నాలు దీక్షలు చేసి చివరకు మాదిగ బిడ్డల ఆత్మబలి దానాలు చేసుకున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. తమ ఓట్లతో అధికారంలో కూర్చున్న నరేంద్ర మోడీ 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమం అమరులైన వారి కుటుంబాలను ఆదుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతి కోసం తమ కుటుంబాలను వదిలి అనేక ఆటుపోట్ల గుర్రై జాతి కోసం ఎన్విరామంగా పనిచేస్తున్న మాదిగ సీనియర్ నాయకులు యువతను సన్మానించుకోవడం రాష్ట్ర అధ్యక్షుడు పాపయ్య ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జయన్న జిల్లాప్రధాన కార్య దర్శి రావుల కృష్ణ ,మండల నాయకులు ఆంజనేయులు ,బాలకృష్ణయ్య, చెన్న య్య , కొండయ్య , సంజీవ్ పాల్గొన్నారు.